ఉద్యోగ అవకాశాలను మెరుగుపరిచేందుకు కృషి

కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతున్న తెలంగాణ విద్యామండలి కార్యదర్శి వెంకటేశ్

కాచిగూడ, ఫిబ్రవరి 8: తెలంగాణ ప్రభుత్వం బ్యాంకింగ్ రంగంలో ఉద్యోగ అవకాశాలను మెరుగుపరిచే విధంగా నిర్మాణాత్మక ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేశ్ అన్నారు. బర్కత్‌పుర అవంతి డిగ్రీ, పీజీ కళాశాల ఆధ్వర్యంలో కాంక్లేవ్-2025 పేరుతో జాతీయ సదస్సును శనివారం కాచిగూడ మున్నూరుకాపు సంఘం మ్యాడం అంజయ్య హాల్లో నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా ప్రొఫెసర్ సీవీ రంజని, మల్లాడి నాగార్జున్, రిచర్డ్‌కింగ్, అభిషేక్ దైజోడే, డాక్టర్ శైలజ, అవంతి కళాశాలల వ్యవస్థాపకుడు, చైర్మన్ ఎం.శ్రీనివాసరావు పాల్గొన్నారు. అనంతరం శ్రీరామ్ వెంకటేశ్ మాట్లాడుతూ.. ప్రస్తుతం విద్యార్థులకు విద్యావకాశాలు మెండుగా ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కొత్త ఆలోచనలతో దేశ అభివృద్ధికి తోడ్పాలని, ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని సాధించడానికి అహర్నిశలు కష్టపడి చదవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అవంతి కళాశాలల అధ్యక్షురాలు ఎం.జ్ఞానేశ్వరి, జనరల్ సెక్రటరీ డాక్టర్ ఎం.ప్రియాంక,ఎండీ శ్రావణ్‌కుమార్,ఉపాధ్యక్షుడు నందీశ్,హెచ్‌ఆర్ డాక్టర్ జయప్రద, ప్రిన్సిపాల్ అప్పారావు, డైరెక్టర్ డాక్టర్ వెంకట రావు, సెక్రటరీ సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లో ఫుడ్ ఫెస్ట్

ఫుడ్ ఫెస్ట్‌ను ప్రారంభిస్తున్న ఎడ్యుకేషన్ కమిషనర్ దేవసేన

సుల్తాన్‌బజార్ : విద్యార్థులను దాగివున్న ప్రతిభను వెలికి తీసేందుకు ఫుడ్ ఫెస్ట్ వంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదం చేస్తాయని కాలేజీ యూత్ ఎడ్యుకేషన్ కమిషనర్ దేవసేన అన్నారు. ఈ మేరకు శనివారం నాంపల్లిలోని ఇందిరా ప్రియదర్శిని ప్రభుత్వ మహిళా కళాశాలలో నిర్వహించిన ఫుడ్ ఫెస్ట్ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. అనంతరఫెస్ట్‌లో ఏర్పాటు చేసిన స్టాళ్లను తిలకించి విద్యార్థులు తయారుచేసిన ఆహార పదార్థాలను సేవించారు. అనంతరం మాట్లాడుతూ మహిళలతో పాటు పురుషులకు ఫుడ్ ఫెస్ట్ కార్యక్రమంలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీసీఈ జేడీలు జి. యాదగిరి. రాజేంద్ర సింగ్. ఏ జీవో బాల భాస్కర్. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చంద్ర ముఖర్జీ, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఇట్టా ఉదయశ్రీ. అధ్యాపకులు పావని. అనితతో పాటు బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ ఫెస్ట్ లో 110 స్టాళ్లు, సుమారు 500 మంది విద్యార్థులు స్వయంగా రూపొందించిన ఆహార పదార్థాలతో పాటు ఆర్ట్స్‌అండ్ క్రాఫ్ట్స్ ప్రదర్శన ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది

రేషన్ కార్డు దరఖాస్తుల స్వీకరణలో అయోమయం

- మీ సేవలో దరఖాస్తుల స్వీకరణకు ఉత్తర్వులు
- వెంటనే 'ప్రజాపాలన', 'మీకోసం'లో దరఖాస్తులు స్వీకరిస్తారని వెల్లడి
- అయోమయంలో దరఖాస్తుదారులు

అబిడ్స్ ఫిబ్రవరి 8 : ప్రజలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న రేషన్ కార్డుల మంజూరు, నూతన కార్డుల కోసం దరఖాస్తుల స్వీకరణ విషయంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రజలను అయోమయానికి గురిచేసింది. ఎన్నో రోజులుగా రేషన్ కార్డుల దరఖాస్తులను స్వీకరిస్తామని ప్రకటిస్తూ వచ్చిన ప్రభుత్వం శుక్రవారం మీ సేవలో రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని ఉత్తర్వులు జారీ చేసింది. ప్రజలు రేషన్ కార్డులు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఇస్తున్నారని సంతోషం చెందిన కొద్ది గంటల్లోనే మీ సేవలో రేషన్ కార్డుల దరఖాస్తులను స్వీకరించరని ప్రజాపాలన, మీకోసం లలో దరఖాస్తులు అందజేయాలని మరోసారి ఉత్తర్వులు జాయిన్ చేయడంతో ప్రజలు అయోమయానికి గురయ్యారు. మీ సేవలో రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నారని తెలుసుకున్న ప్రజలు మీసేవ కార్యాలయాలకు క్యూలు కట్టి అక్కడ రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకుందామంటే ప్రభుత్వం ఆ ఉత్తర్వులను రద్దుచేసిందని చెప్పడంతో నిరాశతో వెనుదిరిగారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు రేషన్ కార్డులను జారీ చేస్తామని వాగ్దానం చేసింది ఆ తరువాత రేషన్ కార్డుల జారీ ప్రక్రియను చేపట్టలేదు కానీ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతి సంక్షేమ పథకానికి రేషన్ కార్డును తప్పనిసరి చేయడంతో అనేకమంది రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్నారు. ఇది ఇలా ఉండగా శుక్రవారం పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులు రేషన్ కార్డుల దరఖాస్తులను మీ సేవలో స్వీకరిస్తారని ఉత్తర్వులు జారీ చేశారు. వెంటనే శనివారం ఆ ఉత్తర్వులను రద్దుచేసి మీకోసం ప్రజా పాలనలో రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకోవాలని ప్రకటించారు. ఒక్కరోజులో ప్రభుత్వం నిర్ణయాన్ని మార్చుకోవడం పట్ల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజా పాలన, మీ కోసం లో నైనా రేషన్ కార్డు దరఖాస్తులను స్వీకరిస్తారా లేదా ప్రశ్నిస్తున్నారు.

అంబర్ పేటలో..

అంబర్‌పేట : మీసేవ కేంద్రాల ద్వారా కొత్త రేషన్ కార్డుల దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియకు బ్రేక్ పడింది. రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు స్వీకరించాలని ప్రభుత్వం శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది. మార్పులు, చేర్పులకు సైతం అవకాశం ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. కానీ కొన్ని గంటలు గడవకముందే ఆ ఆదేశాలను వెనక్కి తీసుకుంది. దీంతో రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకునేందుకు మీ సేవ కేంద్రాల వద్దకు వచ్చిన దరఖాస్తుదారులు చేసేది లేక వెను తిరిగారు. ప్రభుత్వం రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు మీ సేవలో స్వీకరిస్తుందని చెప్పడంతో ప్రజలు శనివారం ఉదయం దరఖాస్తులు తీసుకొని మీసేవ కేంద్రాల వద్దకు వచ్చారు. కొన్ని కేంద్రాల వద్ద క్యూ కట్టారు. దరఖాస్తు తీసుకొని మీసేవ లోపలికి వెళ్లిన వెంటనే సైట్ ఓపెన్ కాకపోవడంతో నిరుత్సాహంగా వెనుతిరిగారు. మీసేవ కేంద్రాల వారు కూడా చేతులెత్తేశారు. దీంతో దరఖాస్తుదారులు ప్రభుత్వంపై మండిపడ్డారు. మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని చెప్పేది ప్రభుత్వమే.. మళ్లీ బ్రేక్ వేసేందుకు కూడా ప్రభుత్వమే అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎందుకు ప్రజలను ఇబ్బంది పెట్టాలని ప్రశ్నించారు. ప్రభుత్వానివి తుగ్లక్ నిర్ణయాలంటూ ఎద్దేవా చేశారు.

దివ్యాంగులకు నిత్యావసర సరుకులు పంపిణీ

తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ కె.వి. రమణాచారి 73వ జన్మదినాన్ని పురస్కరించుకుని నఫీజ్‌రెసిడెన్సీలో గల కార్యాలయంలో శనివారం అఖిల భారత దివ్యాంగుల హక్కుల వేదిక జాతీయ అధ్యక్షులు కొల్లి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పలువురు దివ్యాంగులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేవీ రమణాచారి మాట్లాడుతూ సమాజసేవకు యువత అంకితం కావాలని సూచించారు.

– (తెలుగు యూనివర్సిటీ)

మార్కులు ప్రామాణికం కాదు

నాంపల్లి పబ్లిక్‌గార్డెన్‌లో గల తెలుగు లలిత కళాతోరణం వేదికపై కవాడిగూడకు చెందిన ఇంగ్లిష్ యూనియన్ హై స్కూల్ 30వ వార్షికోత్సవాలు ఆద్యంతం విద్యార్థుల ఆటపాటలు, సాంస్కృతిక ప్రదర్శనల మధ్య జరుగగా హైదరాబాద్ ట్రాఫిక్ అడిషనల్ సీపీ విశ్వనాథ్ పాల్గొని విద్యతో పాటు ఆట పాటలలో చిన్నారులను తీర్చిదిద్దుతున్న పాఠశాల చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ స్వర్ణల తను అభినందించి ప్రతిభ కనబరిచిన వారికి మెడల్స్, సర్టిఫికెట్‌లు, బహుమతులను అందజేశారు. -(తెలుగు యూనివర్సిటీ)

అర్చక, బ్రాహ్మణులకు కేవీ రమణాచారి పెద్ద దిక్కు

డాక్టర్ కేవీ రమణాచారి పెద్ద దిక్కు అని తెలంగాణ దేవాదాయ శాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కాండూరి క్రిష్ణమాచారి అన్నారు. శనివారం మాసబ్ ట్యాంక్ ఏసీగార్డ్స్‌లోని మాజీ ప్రభుత్వ సలహాదారులు డాక్టర్ కేవీ రమణాచారి 73వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన మర్యాదపూ ర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

కళాకారులకు,అర్చక, బ్రాహ్మణులకు ఐఏఎస్ మాజీ ప్రభుత్వ సలహాదారులు

– సుల్తాన్‌బజార్, ఫిబ్రవరి 8

చట్ట సభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

కాచిగూడ, ఫిబ్రవరి 8 : పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి, చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టడానికి ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరుతూ గుజ్జ కృష్ణ ఆధ్వర్యంలో బృందంతో కలిసి ఢిల్లీలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్‌కార్గేను కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా గుజ్జ కృష్ణ మాట్లాడుతూ.. దేశాన్ని అనేక మంది ప్రధాన మంత్రులు పాలించినా బీసీల బతుకులు ఎక్కడ వేసిన గొంగళి.. అక్కడే అన్న చందంగా ఉందని, అందుకు బీసీలు సంఘటితమై ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులకు ప్రమోషన్లల్లో రిజర్వేషన్లు కల్పించి, పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో బోను దుర్గా నరేశ్, కర్రి వేణుమాధవ్, రాజు, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ మహిళా మత్స్యకార సదస్సు

అబిడ్స్ ఫిబ్రవరి 8 : జాతీయ మహిళా మత్స్యకార సదస్సును నగరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమానికి ఎంతో పాటుపడుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా మత్స్యకారుల కోసం చేపడుతున్న సంక్షేమ పథకాలతో వారికి లబ్ధి చేకూరుతోందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు చేసిన వాగ్దానాల మేరకు అన్నింటిని అమలు చేసేందుకు పాటుపడుతున్నారని పేర్కొన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో మత్స్యకారుల సంక్షేమానికి పాటుపడుతున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాలకు చెందిన మత్స్యకార మహిళలు, ప్రతినిధులు పాల్గొన్నారు

ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతున్న కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్

నీలోఫర్‌లో పరిశుభ్రతకు పెద్దపీట

దవాఖాన ఐసోలేషన్ సెంటర్‌లను శుభ్రం చేస్తున్న సిబ్బంది

తెలుగు యూనివర్సిటీ, ఫిబ్రవరి 8: నీలోఫర్ దవాఖానలో ఇటీవల రోగుల సంఖ్య పెరిగిన నేపథ్యంలో అపరిశుభ్ర వాతావరణం లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. నీలోఫర్ పాత భవనం, ఇంటెన్సివ్ కేర్ యూనిట్ భవనం, పిడియాట్రిక్ భవనంలోని గోడలు, ఫ్లోర్, కుర్చీలు, బల్లలు, అగ్నిమాపక పరికరాలు, ల్యాబ్ రూమ్‌లను ఉన్నతాధికారుల పర్యవేక్షణలో ప్రత్యేకంగా క్లీనింగ్ చేపట్టారు. చిన్న పిల్లలు, గర్భిణులు నిత్యం వేలాది వైద్య సేవల కోసం వచ్చే ఆసుపత్రిలో అపరిశుభ్ర వాతావరణం లేకుండా చర్యలు చేపట్టారు. 1500 పడకలు ఉన్న ఆయా విభాగాలలో రోగులు, వారి సహాయకులు ఎక్కడా చెత్తచెదారం, గుట్కా, ఉమ్మి వేయకుండా సిబ్బంది నిరంతరం పర్యవేక్షిస్తూ పరిశుభ్ర వాతావరణం ఉండేల నిఘాను పెంచారు.

పరిశుభ్రతకు పెద్ద పీఠవేస్తున్నాం

నిత్యం వేలాది మంది రోగులు, వారి సహాయకులు వైద్య సేవల కోసం నీలోఫర్‌కు వస్తుంటారు. అపరిశ్రుతకు తావులేకుండా ప్రతి గంట గంటకు ఆయా వార్డులలో సూపర్‌వైజర్లు తనిఖీలు చేస్తున్నారు. ముఖ్యంగా ప్రజలలో అవగాహన పెంచేల చర్యలు తీసుకుంటున్నాం. మూడు షిప్టులలో సిబ్బంది క్లీనింగ్ చేస్తున్నారు.

– పి.ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి

సింధు మహిళా కళాశాలలో 21 వ వార్షికోత్సవం

సింధు మహిళా కళాశాలలో 21 వ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రార్ జి . నరేశ్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సింధు కళాశాల వ్యవస్థాపకుడు ఐ. రామారావు, అధ్యక్షుడు జే వెంకటాచలపతి, ప్రిన్సిపాల్ సంధ్యారాణి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె. ప్రమీలరాణి, వైస్ ప్రిన్సిపాల్ నరేందర్‌రెడ్డి హాజరయ్యారు.

– మెహిదీపట్నం

క్యాన్సర్ నిర్ధారణ యంత్రాలు వితరణ

క్యాన్సర్ వ్యాధినిర్ధారణలో ఉపయోగపడే పరికరాలను అందజేస్తున్న క్లబ్ ప్రతినిధులు

తెలుగు యూనివర్సిటీ, ఫిబ్రవరి 8. క్యాన్సర్ వ్యాధి నిర్ధారణకు అధునాతన యంత్ర పరికరాలను సామాజిక సేవలో భాగంగా రోటరీ ఫౌండేషన్ అందజేయడం జరిగిందని క్లబ్ జిల్లా గవర్నర్ ఉదయ్ పిలానీ తెలిపారు. రెడ్ హిల్స్‌లోగల ఎంఎన్‌జే క్యాన్సర్ దవఖానకు రోటరీ క్లబ్ దాతల నుంచి సేకరించిన నిధుల నుంచి రూ. 42లక్షల విలువైన క్యాన్సర్‌ను నిర్ధారించే అల్ట్రా సౌండ్ మిషన్, గర్భసంచి సమస్యలను నిర్ధారించే మిషన్‌లను అంకాలజీ విభాగం వైద్యులు డాక్టర్ రాధిక, డాక్టర్ కె. ప్రకాశ్, శ్రీకాంత్‌లకు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఉదయ్ పిలానీ మాట్లాడుతూ.. క్యాన్సర్ చికిత్సల కోసం పేదలు ఎక్కువగా వచ్చే ఎంఎన్‌జేలో అధునాత వైద్య పరికరాల అవసరం ఎంతో ఉందని గ్రహించిన రోటరీ క్లబ్ రెండు మిషన్లను అందజేయడం జరిగిందని దీంతో ఖర్చుతో కూడిన టెస్టులు ఉచితంగానే పొందవచ్చని అన్నారు. క్లబ్ సభ్యులు సురేన్ పోరూరి మాట్లాడుతూ.. గత ఐదు సంవత్సరాలుగా రోటరీ క్లబ్ ఎంఎన్‌జే దవాఖానకు సుమారు ఐదు కోట్ల రూపాయల విలువగల పరికరాలను అందజేయడం జరిగిందన్నారు. అంకాలజీ విభాగం వైద్యులు డాక్టర్ రాధిక , రోటరీ క్లబ్ ప్రతినిధులు రమణ దేవరకొండ, నంబూరి వెంకటరాజు, మధన్‌మోహన్, పి.వి. అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గెలుపులో భాగమైనందుకు సంతోషంగా ఉంది

అంబర్ పేట, ఫిబ్రవరి 8: ఇటీవల మలేషియాలో జరిగిన అంతర్జాతీయ మహిళా అండర్-19 క్రికెట్ వరల్డ్ కప్ ను భారత జట్టు గెలిచింది. ఈ జట్టు సభ్యులలో ఒకరైన ద్రితీ కేసరిని బాగ్‌అంబర్ పేట డీడీ కాలనీకి చెందిన అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం శనివారం ఘనంగా సత్కరించింది. ఎందుకంటే ద్రితి కేసరి మూడో తరగతి నుంచి 8వ తరగతి వరకు ఈ పాఠశాలలోనే చదువుకున్నది. పాఠశాల రీజనల్ డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డైరెక్టర్ రూపారెడ్డి, టెక్నికల్ ఆపరేషన్స్ డైరెక్టర్ కౌశిక్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ సులక్షణ అంది క్రికెటర్ ద్రితి కేసరి ఇంటికి వెళ్లి ఆమెతో పాటు వారి తల్లిదండ్రులను అభినందించారు. తమ పాఠశాలలో చదివిన విద్యార్థి అండర్ 19 క్రికెట్ వరల్డ్ కప్ ఇండియా జట్టులో చోటు సంపాదించుకొని గెలుపులో భాగమైనందుకు సంతోషంగా ఉందని అన్నారు.

రైలు ఢీకొని వ్యక్తి మృతి

కాచిగూడ,ఫిబ్రవరి 8: పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. కాచిగూడ హెడ్‌కానిస్టేబుల్ చిమ్మానాయక్ వివరాల ప్రకారం గుర్తుతెలియని వ్యక్తి(40)శుక్రవారం రాత్రి ఉందానగర్-జూకల్ రైల్వేస్టేషన్‌ల మధ్య పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొనడంతో ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ఉస్మానియా దవాఖానకు తరలించారు. సిమెంట్ రంగు టీషర్ట్, బూడిద రంగు ప్యాంట్ ధరించి, ఎత్తు 5.5 ఉన్నట్లు తెలిపారు. వివరాల కోసం 8712568495లో సంప్రదించాలని కోరారు.

టప్పాచబుత్రలో దొంగ అరెస్టు

- రెండు లక్షల సొత్తు స్వాధీనం

కార్వాన్, ఫిబ్రవరి 8: టప్పాచబుత్రలో ఇంటి తాళాలను పగులగొట్టి దొంగతనాలకు పాల్పడుతున్న ఓ పాత నేర స్తుడిని పోలీసులు శనివారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ కె. రాములు తెలిపిన వివరాల ప్రకారం.. గత ఏడాది ఆగస్టు 25వ తేదిన నటరాజ్‌నగర్ ప్రాంతంలోని సల్మాన్‌ఖాన్ ఇంట్లోకి ప్రవేశించేందుకు గాను ఇంటి తాళాలను విరగొట్టి రెండు తులాల బంగారు నెక్లెస్, ఒక తులం విలువ చేసే రెండు జతల కమ్మలు ఆభరణాలను, రూ. 4 లక్షల నగదును, ఒక ఫోన్ దొంగతనానికి గురయ్యా యని బాధితుడు సల్మాన్‌ఖాన్ టప్పాచబుత్ర పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తులో భాగంగా జిర్రా ప్రాంతానికి చెందిన సయ్యద్ పర్వేజ్(41) దొంగతనానికి పాల్పడట్లు గుర్తించారు. శనివారం సయ్యద్ పర్వేజ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా సల్మాన్‌ఖాన్ ఇంట్లో చోరికి పాల్పడ్డది తానేనని అంగీకరించాడు. నిందితుడి నుంచి రూ.11.500 వేల నగదు, 3.2 తులాల బంగారు ఆభరణాలు, ఫోన్ మొత్తం రెండు లక్షల రూపాయల విలువ చేసే సొత్తును స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును టప్పాచబుత్ర డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ అభిలాష్ ఆధ్వర్యంలో నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.

పాగాకు ఉత్పత్తుల తనిఖీ..

కార్వాన్ : దవాఖాన ప్రాంగణంలో మద్యం, గుట్కా, పొగాకు ఉత్పత్తులను విని యోగించరాదని హెచ్చరించే బోర్డులు దర్శనమిస్తున్నా కొందరు నిర్లక్ష్యంగా వ్యవహరిసున్నారు. దీంతో ప్రవేశ ద్వారా వద్ద ప్రతి ఒక్కరినీ తనిఖీలు చేసి సెక్యూరిటీ సిబ్బంది లోపలికి అనుమతిస్తున్నారు. తనిఖీలలో పొగాకు ఉత్పత్తులు, గుట్కా తదితర పదార్థాలు దొరికితే వాటిని స్వాధీనం చేసుకుని గట్టిగానే మందలిస్తున్నారు. ఎవరైనా ఎదురు తిరిగితే పోలీసులకు పట్టిస్తున్నారు.

భారతీయ సనాతన ధర్మాన్ని కాపాడుకోవాలి

కేవీ రమణాచారిని సత్కరిస్తున్న వక్తలు

రవీంద్రభారతి, ఫిబ్రవరి 8 : భారతీయ సనాతన కళ ధర్మాన్ని కాపాడుకోవాలని పుష్పగిరి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ అభినవోద్దండ విద్యాశంకర భారతీస్వామి అన్నారు. తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కేవీ రమణాచారి 73వ జన్మదిన వేడుకలు సత్కలాభారతి, యువకళావాహిని, తెలంగాణ జానపద కళాకారుల ఆధ్వర్యంలో డాక్టర్ రమణాచారి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విద్యాశంకర భారతీస్వామి పాల్గొని జ్యోతి ప్రజ్వలనం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన అనుగ్రహ భాషణం చేస్తూ కేవీ రమణాచారి జన్మదిన వేడుకలు 15 రోజులుగా మహాయజ్ఞంలా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ధర్మాన్ని రక్షించకపోతే భావితరాలకు కళా సంపద అందకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం కళా దృష్టితోనే భగవంతుని చూడగలుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డా.మామిడి హరికృష్ణ, అక్కినేని నాగేశ్వరరావు నాటక కళా పరిషత్ అధ్యక్షుడు సారిపల్లి కొండలరావు,డాక్టర్ ఈ గంగాధర్, సత్కలాభారతి వ్యవస్థాపకుడు సత్యనారాయణ, లంక లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మాంగ్ కులస్తులను గ్రూప్- బి,లో చేర్చాలి

రవీంద్రభారతి, ఫిబ్రవరి 8: ఎస్సీ వర్గీకరణ ప్రక్రియలో మాంగ్ కులస్తులకు న్యాయం చేయాలని విద్యా, ఉద్యోగ రంగాల్లో వెనుకబాటుకు గురైన వారిని గ్రూప్- బి, లో చేర్చాలని ఎంఆర్‌పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో మాంగ్ కులస్తుల ఆధ్వర్యంలో సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి కాంబ్లే బాలాజీ మాదిగ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా విచ్చేసిన మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ.. మహారాష్ట్ర నుంచి మైగ్రేడ్ అయిన మాంగ్‌లు ఉమ్మడి అదిలాబాద్ జిల్లావ్యాప్తంగా నివసిస్తున్నారని తెలిపారు. గతంలో వీళ్ల ఆర్థిక పరిస్థితి, వెనుకబాటుతనం దృష్టిలో పెట్టుకొని ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన క్రమంలో మాంగ్‌కులస్తులు మాదిగలతోపాటు గ్రూప్-బి, లో ఉన్న విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నామన్నారు. జస్టిస్ షమీ మాస్టర్ కమిషన్ ఎస్సీ వన్ ఎస్సీలో అసమానతలు ఉన్నాయి కాబట్టి ఎస్సీ వర్గీకరణ చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి రిపోర్టు ఇవ్వడం జరిగిందన్నారు. మాదిగలతో ఉన్న కులాలను తీసుకువచ్చి వేరే గ్రూప్‌లో వేయడం అన్యాయమన్నారు. మాజీ ఎంపీ వెంకటేశ్ నేతకాని, జర్నలిస్టు ఇస్మాయిల్ సయ్యద్, మాంగ్ కుల నాయకులు మోరే నర్సింగ్, కాంబ్లె బాలాజీ, దాసరి రాంప్రసాద్ పాల్గొన్నారు.

మందు బాబులపై కేసులు

కాచిగూడ, ఫిబ్రవరి 8: మద్యం సేవించి వాహనాలు నడిపిన మందు బాబులపై కాచిగూడ ట్రాఫిక్ పోలీసులు కేసులు నమోదు చేశారు.ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎ.శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి తెలంగాణ యువతి మండలి సమీపంలో ట్రాఫిక్ సిబ్బందితో కలిసి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 10 మంది ద్విచక్ర వాహనదారులపై కేసులు నమోదు చేశారు. ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ.. వాహనదారులు కుటుంబ సభ్యులను దృష్టిలో పెట్టుకొని వాహనాలను నడపాలని, తాగుడుకు బానిసై తమ విలువైన ప్రాణాలను పోగొట్టుకోవద్దని సూచించారు.

సదుపాయాల కల్పనకు ముందుకు రావాలి

నేతాజీనగర్ పాఠశాలలో డిజిటల్ క్లాసులకు హాజరైన విద్యార్థులు

మైలార్‌దేవ్‌పల్లి, ఫిబ్రవరి 8: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు దాతలు ముందుకు రావాలని నవయువ యూత్ క్లబ్ అధ్యక్షుడు ఏర్ప కుమారస్వామి, ఉపాధ్యక్షుడు రమేశ్‌రెడ్డి కోరారు. పద్మశాలిపురానికి చెందిన రాముయాదవ్ నేతాజీనగర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు డిజిటల్ క్లాస్‌ల నిర్వహణకు ఉచిత ఇంటర్నెట్ సదుపాయం కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు రాముయాదవ్‌ను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేశ్వర్, లక్ష్మి, మమత, యాద మ్మ, నవయువ యూత్ క్లబ్ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజల అభివృద్ధికి కృషి చేయాలి

మెహిదీపట్నం : ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటిని పరిష్కరించడానికి ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు కృషి చేయాలని హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ అన్నారు. శనివారం వైసీని కార్వాన్ ఎమ్మెల్యే మహమ్మద్ కౌసర్ మొయినుద్దీన్‌కలిసి నియోజకవర్గంలో జరుపుతున్న అభివృద్ధి పనుల గురించి వివరించారు.

ప్రజలకు ఇబ్బందులు లేకు